# 7

# యేసులో శిష్యుల జీవితము

## (యోహాను 15)

*“నేను నిజమైన ద్రాక్షావల్లిని, నా తండ్రి వ్యవసాయకుడు. నాలో ఫలింపని ప్రతి తీగెను ఆయన తీసి పారవేయును; ఫలించు ప్రతి తీగె మరి ఎక్కువగా ఫలింపవలెనని దానిలోని పనికిరాని తీగెలను తేసివేయును. నేను మీతో చెప్పిన మాటనుబట్టి మీరిప్పుడు పవిత్రులైయున్నారు. నాయందు నిలిచియుండుడి, మీయందు నేనును నిలిచియుందును, తీగె ద్రాక్షావల్లిలో నిలిచియుంటేనే గాని తనంతట తానే యేలాగు ఫలింపదో, ఆలాగే నాయందు నిలిచియుంటేనే కాని మీరు ఫలింపరు. ద్రాక్షావల్లిని నేను, తీగెలు మీరు, ఎవడు నాయందు నిలిచియుండునో నేను ఎవనియందు నిలిచియుండునో వాడు బహుగా ఫలించును; నాకు వేరుగా ఉండి మీరేమియు చేయలేరు, ఎవడైనను నాయందు నిలిచియుండని యెడల వాడు తీగెవలె బయట పారవేయబడి ఎండిపోవును; మనుష్యులు అట్టివాటిని పోగుచేసి అగ్నిలో పారవేతురు, అవి కాలిపోవును” (1-6 వచనాలు).*

యేసు ఆయన అపొస్తలులను ఆయన వెడలిపోవుటను గూర్చి వారిని సిద్ధపరచుచున్నప్పుడు, ఆయన వారితో లేనప్పుడు వారు ఎలాంటి ఆత్మీయ జీవితమును కల్గియుండాలో దానికి వారిని సిద్ధపరిచాడు. ద్రాక్ష మరియు దాని తీగెలను సాదృశ్యముగా ఉపయోగించి ఈ ప్రధానమైన సత్యమును వారికి తెలిపాడు. ఆయన తండ్రిని వ్యవసాయ దారుడుగా ఆయనను ద్రాక్షవల్లిగా, మరియు ప్రతి శిష్యుని ద్రాక్షావల్లికి అంటుకున్న తీగెలుగా చిత్రించాడు. ఈ సాదృశ్యమునకు కేంద్ర భావమైన జీవము నిచ్చుచున్న బాంధవ్యము ఇతర బాంధవ్యములను రద్దుపరచుతుంది. అది తండ్రి, కుమారుడు మరియు శిష్యులను చేర్చే త్రికోణాకారమైన బాంధ్యవ్యము.

అవగాహన చేసుకొనుటకు యేసు మాటలు మనకు జీవమైయున్నవి, అవి అపొస్తలులకు కూడ కేవలము అవగాహనకు జీవమైయున్నవి. ఆయన తన తండ్రి కుడిపార్శ్వమున కూర్చుండిన తర్వాత ఆయనను అనుసరించు వారు ఎలా ఆత్మీయ జీవమును కల్గియుంటారో యేసు వారికి వివరించుచున్నాడు. అపొస్తలులు ఎంతో కాలము యేసు వ్యక్తిగతముగా వారితో ఉండబోవడంలేదు, కాని వారు జీవమునిచ్చే విధానములో ఆయనతో సంబంధము కల్గియుంటారు. మనము క్రీస్తుకొరకు ఈ రోజున జీవిస్తే, మనము ఆయనలో జీవిస్తాము మరియు ఆయనద్వారా, ద్రాక్షవల్లి ద్వారా కొమ్మ నివసించునట్లు మనము జీవిస్తాము.

### ఆవశ్యకమైన బాంధవ్యము

*నిశ్చయముగా, యేసుతో శిష్యులు కల్గియున్న బాంధవ్యము పూర్తిగా ఆవశ్యకమైన బాంధవ్యము.* యేసు తాను ద్రాక్షవల్లినని గుర్తించాడు మరియు మనము ఆయనతో అంటుకట్ట బడియుండకపోతే తీగె ద్రాక్షావల్లిలో ఉండకపోతే ఎలా జీవముండదో అలాగే మనము ఆయనయందు అతుకబడియుండకపోతే మనకు ఆత్మీయ జీవము ఉండదు. “నేను నిజమైన ద్రాక్షవల్లిని, నా తండ్రి వ్యవసాయకుడు” (15:1) అని ఆయన చెప్పాడు. తర్వాత, “ఎవడైనను

నాయందు నిలిచి యుండని యెడల వాడు తీగెవలె బయటపారవేయబడి యెండిపోవును; మనుష్యులు అట్టి వాటిని పోగుచేసి అగ్నిలో పారవేతురు, అవి కాలిపోవును" (15:6) అని చెప్పాడు.

ఈ సాదృశ్యమును ఉంచుటతో, ఎప్పుడైతే ఒకడు నిజమైన ద్రాక్షావల్లిలో అంటుకట్ట బడుతాడో అప్పుడు క్రైస్తవ జీవితము ప్రారంభమౌతుంది - అది, అతడు ఎప్పుడు క్రైస్తవుడవుతాడో అప్పటినుండి ప్రారంభమవుతుంది, రక్షణ పొందుటలో విశ్వాసము, పశ్చాత్తాపము, ఒప్పుదల, మరియు బాప్తిస్మము ఉంటాయి, ఆ విధముగా మనము ద్రాక్షావల్లిలో భాగమైయుంటాము. పౌలు వేరైన రూపమును ఉపయోగించుచు ఇలా చెప్పాడు. "క్రీస్తులోనికి బాప్తిస్మము పొందిన మీరందరు క్రీస్తును ధరించుకొనియున్నారు" (గలతీయులకు 3:27). బాప్తిస్మములో మనము క్రీస్తులో ప్రవేశించాము మరియు ఆయనను చుట్టుకున్నాము లేదా ధరించాము ఆయన చెప్పాడు. ద్రాక్షావల్లి మీద కొమ్మలుగా, క్రీస్తులో అభివృద్ధిచెందే నూతన జీవము మనము కల్గియుంటాము, వికసిస్తాము మరియు మనము ఆయనలో ఉంటె ఆయన ద్వారా జీవము పొంది ఫలిస్తాము. మనము క్రీస్తుతో ఎకీభవిస్తాము మరియు ఆ ఏకత్వములో నిలిచియుంటాము. ద్రాక్షవల్లిలో లేని ఏ తీగె ఫలించదు, మరియు క్రీస్తులో లేనివారు క్రైస్తవ జీవితమును జీవించలేరు.

## ఎడతెగని బాంధవ్యము

*యేసుతో మన బాంధవ్యము ఎడతెగని బాంధ్యము,* ద్రాక్షావల్లిని నేను, తిగెలు మీరు ఎవడు నాయందు నిలిచియుండునో నేను ఎవనియందు నిలిచియుందునో వాడు బహుగా ఫలించును; నాకు వేరుగా ఉండి మీరేమియు చేయలేరు (15:5). ఆయన ఉపయోగించిన పదము "నిలిచియుండుట," ఎడతెగని స్థితిని తెలుపుతుంది. ఆయనతో మనము కల్గియున్న బాంధవ్యము శాశ్వతమైనది, ప్రతిదినము, మరియు అభివృద్ధి చెందే బాంధవ్యము.

వైద్యులు నరాల ద్వారా పోషణ అందించకపోయినట్లైతే భోజనము చేయని వ్యక్తి మరణిస్తాడు. ఆహారం లేకుండ ఏ వ్యక్తి జీవించడు. యేసుతో మన బాంధవ్యము, యేసుతో నడచుట, యేసుద్వారా ప్రార్థించుట, యేసు మాట చేత పోషింపబడుట మరియు ఆయన సారూప్యములో ఎదుగుట మీద ఆధారపడి ఉంటుంది.

## ఫలభరితమైన బాంధవ్యము.

*మనలో క్రీస్తు జీవితము ఉండుట అనగా ఆయనతో మన బాంధవ్యము ఫలభరితమై యుంటుంది.* "నాయందు నిలిచియుండుడి, మీయందు నేనును నిలిచియుందును. తీగె ద్రాక్షావల్లిలో నిలిచియుంటేనే గాని తనంతట తానే యేలాగు ఫలింపదో అలాగే నాయందు నిలిచియుంటేనే కాని మీరును ఫలింపరు" (15:4). మనలో దైవికమైన శక్తి ప్రవహించు కొలది, మనము దానితో పనిచేయాలి. మనము ఆ శక్తికి ప్రతిస్పందించి మనలో క్రీస్తు జీవితము ఏమి ఫలించిందో దానిని మనము ఫలింపనియ్యాలి – ఆత్మీయ జీవము, ఆయనవలె అభివృద్ధి చెందుట, ఆయన వంటి ప్రేమ, ఆయన సేవచేసినట్లు చేయుటకు పాటుపడాలి – లేదా ఆత్మీయముగా మనము మరణిస్తాము. డబల్యూ గ్రహం సోర్జీ ఇలా వ్రాశాడు,

> రెండు సంగతులు అనుకోవచ్చును; మొదటిది, ఎక్కడ జీవము లేకపోతే అక్కడ ఫలించుట ఉండదు; మరియు రెండవది, ఎక్కడ జీవము ఉంటుందో అక్కడ ఎల్లప్పుడు కొంతమేర ఫలింపు ఉంటుంది.[1]

యేసు ఇలా కూడ చెప్పాడు, "నాలో ఫలింపని ప్రతి తీగెను మరి ఎక్కువగా ఫలింపవలెనని దానిలోని పనికి రాని తీగెలను తీసివేయును" (15:2). మనము ద్రాక్షావల్లితో అంటుకట్ట బడియుండాలి మరియు ద్రాక్షావల్లినుండి వచ్చు దైవసంబంధమైన జీవమును సరిగా ఉపయోగించుకోవాలి. మనము ఆ జీవమును మృధువుగా చేసుకొని అదే విధముగా మనము ఆత్మను అణచుకొని ఆయన నడిపించిన ప్రకారము లోకములో నెమ్మదిగా ఉండాలి.

మనము ఎప్పుడైతే క్రీస్తు దైవికమైన శక్తిని అంగీకరించగలిగి ఉంటామో మరియు మనలో ఆ శక్తిని పని చేయనిస్తామో, ఆయన సారూప్యములోనికి ఎక్కువగా మరి ఎక్కువ తయారు చేస్తుంది, మనము తండ్రి ప్రోత్సాహము పొందుటవలన మనము తొందరగా ఎదుగుతాము. దేవుడు కొన్నిసార్లు మనలను సరిచేసి మనలో ఆయన కుమారుని జీవమును పూర్తిగా మరియు ఎక్కువ శాశ్వతముగా మనలో జొప్పిస్తాడు. అపొస్తలులు ఇటీవల యేసు మాటల చేత సరిచేయబడ్డారు. ఆయన వారికి ఇలా చెప్పాడు, "నేను మీతో చెప్పిన మాటనుబట్టి మీరిప్పుడు పవిత్రులైయున్నారు" (15:3). ఆ విధముగా, మన తండ్రి తరచుగా మన హృదయములో ప్రవేశించిన వాక్యముద్వార క్రొత్తగా శక్తి మనలను నడిపించి మరి ఎక్కువ ప్రభావితముగా నరుకు అంచువలె సరిచేసి మనలను నడిపించును.

## ముగింపు

యేసు, అప్పుడు మన నిరీక్షణ, మన ఉదాహరణ, మన నాయకుడు, మన రక్షకుడు, మరియు మన ప్రభువు మాత్రమే కాదు, కాని ఆయన మన జీవము కూడ అయి ఉన్నాడు. ఆయన లేకుండ మనకు ఏమియులేదు, ఆయన లేకుండ మనమేమియు చేయలేము ఈ లోకములో మన జీవితము ఆయనతో సర్వోన్నతమైన బాంధవ్యమును కల్గియుంటుంది – అది ఆవశ్యకము మరియు కొనసాగించబడునది, ఫలభరితమైన బాంధవ్యమును కలుగజేసి మరియు దేవునికి మహిమను తెస్తుంది.

---

సూచన

[1]W. Graham Scroggie, *The Gospel of John*, Study Hour Commentaries (Grand Rapids, Mich.: Zondervan Publishing House, 1976), 101.

---

*"మరియు సమస్తమును ఆయన పాదముల క్రింద ఉంచి, సమస్తముపైన ఆయనను సంఘమునకు శిరస్సుగా నియమించెను. ఆ సంఘము ఆయన శరీరము; సమస్తమును పూర్తిగా నింపుచున్న వాని సంపూర్ణతయై యున్నది" (ఎఫెసీయులకు 2:22, 23).*

*"ఏలయనగా దైవత్వముయొక్క సర్వపరిపూర్ణత శరీరముగా క్రీస్తునందు నివసించుచున్నది; మరియు ఆయనయందు మీరును సంపూర్ణులైయున్నారు; ఆయన సమస్త ప్రధానులకును అధికారులకును శిరస్సైయున్నాడు" (కొలొస్సయులకు 2:9, 10).*